# మకరరాశి

## ఉత్తరాషాడ 2, 3, 4 పాదములు, శ్రవణ 1, 2, 3, 4 పాదములు, ధనిష్ఠ 1, 2 పాదములు

ఈ రాశివారికి గురువు జులై 13 వరకు 7 వ ఇంట రజితమూర్తి, తదుపరి 8 వ ఇంట సువర్ణమూర్తి, శని ఈ సంవత్సర మంతయు 11 వ స్థానమున రాజితమూర్తిగా సంచారము చేయును, రాహువు జనవరి 29 వరకు 9 వ స్థానములో సువర్ణమూర్తి, తదుపరి 8 వ ఇంట సువర్ణమూర్తి, కేతువు జనవరి 29 వరకు 3 వ ఇంట సువర్ణమూర్తి, 2 వ ఇంట సువర్ణమూర్తి గా సంచారము చేయును.

ఈ సంవత్సరము గ్రహసంచారము అనుకూకముగా వుంటుంది, శుభ కార్యక్రమములు నిర్విఘ్నముగా కొనసాగుతాయి, ఉద్యోగ, వ్యాపార వ్యవహారాలలో సంత్రుప్తికరముగా వుంటుంది, ఆకస్మిక ధన లాభమునకు అవకాశము వుంటుంది. ఈ రాశివారికి జులై 14 వరకు సప్తమ గురుని సంచారముచే ఆయురారోగ్యము సిద్దిస్తాయి, మీరు అనుకున్న పనులు నిర్విఘ్నముగా సాగుతాయి, మీ ఆలోచనలు శుభకరముగా సాగుతాయి, గొప్ప వ్యక్తుల దర్శనము కలుగుతుంది, తదుపరి అష్టమ స్థాన సంచారము అంతగా అనుకూలించదు, కాని గురుని నైసర్గిక శుభత్వముచే దోషము కొంత వరకు తగ్గును, శని లాభ స్థాన సంచారముచే శుభ కార్యములు, గృహ నిర్మాణములు ఫలిస్తాయి, ఉద్యోగస్తులకు, వ్యాపారులకు ప్రభుత్వము వలన కొంత ఇబ్బందులు పడుతారు, ప్రతి చిన్న విషయానికి తొందరపాటుతో సమస్యలు కొని తెచ్చుకుంటారు, కాని మీ చాకచక్యముతో వాటిని తొందరగా పరిష్కరించుకుంటారు.

మీరు ఎప్పటి నుండో అనుకుంటున్న పనులు సత్వరమే పూర్తి చేయగలుగుతారు, ఆగిపోయిన పనులు వెంటనే పూర్తి అవుతాయి, ఆరోగ్య విషయములో, మానసిక విషయములో కొంత జాగ్రత్త అవసరము, జనవరి 29 తరువాత రాహు కేతువుల సంచారము అంత అనుకూలముగా ఉండక పోవుట వలన దూర ప్రయానములు, విదేశీ యానములు ఫలించవు. సంతానము వలనా కొంత మానసిక ఇబ్బంది, అశాంతి కలుగుతుంది. వారిని సక్రమమైన మార్గములో పెట్టె ప్రయత్నమూ చేయుట మంచిది, ఈ రాశి రాజకీయ నాయకులకు మిశ్రమ ఫలితాలు వుంటాయి, వ్యతిరేకుల నుంచి ఇబ్బందులు తప్పవు. ఉద్యోగస్తులు, వ్యాపారస్తులు, పై అధికారుల వలన ఇబ్బందులు పడుతారు. కొంత ఓపికతో వారినుండి రక్షించుకోగలరు, ఇంజనీర్లు, వైద్యులు, స్వయంవృత్తి వారు, చిన్న చిన్న వ్యాపారస్తులకు కొంత వరకు మంచికాలము, ఆశించిన పనులు నెరవేరుతాయి, కోళ్ళు, మత్స్యవ్యాపారులకు, వుమ్మడి వ్యాపారస్తులకు మంచికాలము, భాగస్వామ్య వ్యారులకు చిన్న చిన్న భేదాభిప్రాయములు వచ్చినను చర్చల ద్వారా వాటిని తొలగించుకుంటారు. పిల్లల ఆరోగ్య విషయములో తగు జాగ్రత్త అవసరము, మంచి వ్యక్తుల పరిచయము మీకు లాభిస్తుంది, గురువుల ఆశీర్వాదము లభిస్తుంది.

ఈ రాశివారు రాహు, కేతు జపహోమాదులు, చండిపారాయణము, మంగళ, శుక్ర వార నియమములు పాటించుట, దుర్గా దేవి అర్చన, కుంకుమ పూజలు జరిపించుట మంచిది, స్త్రీలు ప్రతినిత్యము ఆదిత్య హృదయ పారాయణము, లలితా పారాయణము చేయవలెను.

www.sakalapoojalu.com